

అమృతమూర్తికి అశ్రునివాళి

తేదీ : 28-01-2025 మంగళవారం రోజున
శ్రీమతి నాతి సుభద్ర గారు
స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.

తేదీ : 6-2-2025 గురువారం రోజున మ.12-30 ని. లకు
దశ దినకర్మ మా స్వగృహమునందు జరుపబడును, కావున
తామెల్లరూ విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మనవి చేయుచున్నాము

కీ॥శే॥ శ్రీమతి నాతి సుభద్ర గారు
జననం : 14-05-1943 మరణం : 28-01-2025

ఇట్లు

భర్త : మల్లికార్జున రావు
కొడుకులు, కోడళ్లు : శరత్ & ప్రతిభ, రవి చందర్ & సుషుమ్న
కూతుర్లు, అల్లుళ్లు : రాధిక & సమ్మయ్య, సుజన & అరుల్ జ్యోతి
మనమలు, మనుమరాళ్లు : పూజిత-విశ్వనాధ్, సాహిత్య-సచిన్,
అమేయ, ఆర్యణి, సంఘమిత్ర, ఊర్జ, అమర్త్య & అక్షయ

మరియు బంధు మిత్రులు

కార్యస్థలం
11-24-85, శాతవాహన పురి
కె.ఆర్.గార్డెన్స్ వెనకాల, దేశాయ్ పేట రోడ్,
వరంగల్ - 506002



# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 123
పేజీలు : 08 | వెల: రూ.5/-

మంగళవారం
ఫిబ్రవరి 04, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





8లో..

## క్యాన్సర్ పై యుద్ధం

- ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
- ముందుగా గుర్తిస్తే నయం చేయడం తేలిక
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- వాక్ రన్ లో పాల్గొన్న సినీ నటి గౌతమి



2లో..

## పీహెచ్ సీలో మెరుగైన వైద్యం

- మార్చి నాటికి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు పూర్తి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



8లో..

## వరంగల్ లో కాషాయ జెండా ఎగురేస్తాం

- పాత, కొత్త నాయకులతో కలిసి పనిచేస్తా
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- భద్రకాళి గుడిలో ప్రత్యేక పూజలు

8లో..



## ఘనంగా రథసప్తమి వేడుకలు

వివరాలు2లో..




NATIONAL HEALTH MISSION
TELANGANA
Regd.No. H-52
AITUC

# కలగానే క్రమబద్ధీకరణ

- రెండు దశాబ్దాలుగా ఎన్ హెచ్ఎం ఉద్యోగులు, సిబ్బంది ఎదురుచూపులు
- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలోనే విధులు
- చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు
- ఏడునెలలుగా పీఆర్సీ ఏరియర్స్ నిలిపివేత
- రెగ్యూలర్ చేయాలంటూ ఆందోళనలు

దేశవ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 2000 సంవత్సరంలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ఎం)ను ప్రారంభించింది. ఇందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో 17,541 మందిని వివిధ విభాగాల్లో ఉద్యోగులు, సిబ్బందిని నియమించింది. వీరంతా నాటి నుంచి నేటి వరకు సుమారు 25 సంవత్సరాలుగా అరకొర వేతనాలతోనే కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. దీంతో ఎన్ హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. అయితే ఎన్నికలొచ్చిన ప్రతిసారి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కొలువులును క్రమబద్ధీకరిస్తామంటూ నేతలు వాగ్దానాలు చేస్తున్నారు తప్ప ఆచరణలో అమలు చేయడంలేదన్న ఆరోపణలున్నాయి. దీనికితోడు గత ఏడు నెలలుగా పీఆర్సీ ఎరియర్స్ నిధులు నిలిచిపోవడంతో ఎన్ హెచ్ఎం ఉద్యోగులు, సిబ్బంది పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి